క్లుప్తంగా

వేతనాలు పెంచాలి

జనగామ రూరల్: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి రూ.18 వేల వేతనం ఇవ్వాలని డీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింగం కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం అందజేశారు. ఆశలు రమ, విజయ, శోభ, శారధ, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ బాటిళ్ల పంపిణీ



జనగామ రూరల్: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వాటర్ బాటిళ్లను రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి పోరిక అను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జైలర్ పోరిక కృష్ణకాంత్, హెచ్‌ఎం లచ్చిరాం, వాసు, రతన్‌సింగ్, జయరాం, సరోజన, స్వరూప, స్వాతి, రాములు, రాజయ్య, సారయ్య, పరమేశ్వర్, ఉపేందర్, హరిచంద్ పాల్గొన్నారు.

టిఫిన్ బాక్సులు..

దేవరుప్పుల: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంబటి చంద్రమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు టిఫిన్ బాక్సుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం స్వప్న, దాతలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి వినియోగంపై కఠిన చర్యలు

దేవరుప్పుల: వ్యక్తిగత, పరిసరాల కుటుంబాల విధ్వంసానికి దారితీసే గంజాయి వినియోగంపై చట్టపరంగా కఠిన చర్యలు అనివార్యమని పాలకుర్తి ఎస్సై గట్ల మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం సింగరాజుపల్లికి చెందిన జోగు అర్జున్, రచ్చ చందు గంజాయి సేవిస్తున్న సమాచారం మేరకు దాడి చేయగా నిర్ధారణ అయింది. ఈ మేరకు సదరు వ్యక్తుల దగ్గర ఉన్న 50 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్‌తోపాటు మోటారు సైకిల్ సీజ్ చేశామన్నారు. గ్రామాల్లో గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగంపై సమాచారం అందిస్తే సదరు వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

బోనస్‌తో పాటు రుణమాఫీ పూర్తి చేయాలి



కొడకండ్ల: రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ బోనస్‌ను అందించడంతో పాటు ఇచ్చిన హామీకనుగుణంగా రుణమాఫీ పూర్తి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మొండ్రాయి గ్రామ శివారులోని వరి కల్లాలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ నాయకులు వెంకటేశ్వర్‌రావు, రాజిరెడ్డి, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయండి



నర్మెట: మోడల్ స్కూల్ విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన రసాయన శాస్త్రం ఉపాధ్యాయుడు కరుణాకర్‌ను తక్షణం విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ సంఘటనపై వివరాలు తెలుసుకున్న ఆయన గురువారం మాట్లాడారు. సదరు ఉపాధ్యాయుడు నెల రోజులుగా విద్యార్థినులను వేదిస్తున్న విషయం తెలిసినా ప్రిన్సిపాల్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లకపోవడం విచారకరమని అన్నారు. కళాశాలలో పర్యవేక్షణ లోపించిందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కృష్ణ, అఖిల, తరుణ్, వీరన్న, రిషి, దీప్తి, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

సమాజ హితం కోసం యువత పాటుపడాలి

దేవరుప్పుల: చెడు వ్యసనాల భారిన పడకుండా సమాజ హితం కోసం యువత పాటుపడాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని కోలుకొండలో సీపీ ఆదేశాల మేరకు సమాజ రుగ్మతల నివారణ, కొత్త చట్టాల వినియోగంపై పోలీసు జాగృతి కళాబృందం గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై ఊర సృజన్‌కుమార్, కళాబృందం ప్రతినిధులు నాగమణి, విలియమ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నారాయణ,విక్రమ్, రాజు, చిరంజీవి పాల్గొన్నారు.



జనగామ రూరల్: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



బచ్చన్నపేట: జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పాలకుర్తి టౌన్: సిద్ధార్థ విద్యాలయంలో స్వయంపాలన దినోత్సవంలో విద్యార్థులు

ఘనంగా బాలల దినోత్సవం

సాక్షి నెట్‌వర్క్: భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నెహ్రూ చిత్రపటాలకు పూలలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు మహనీయుల వేషధారణలో ఆకట్టుకున్నారు. అలాగే పలు పాఠశాలల్లో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించి ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. దేవరుప్పులలోని సాయిప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు స్వయంపాలనకు ముందు ప్రజాప్రతినిధులు, అధికారుల వలె రహదారిపై కాన్వాయ్ నిర్వహించారు. పాఠశాలల హెచ్‌ఎంలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు జిల్లా పార్టీ కార్యాలయం, పలు మండల కేంద్రాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



చిల్పూరు: రాజవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి విక్రం



నర్మెట: మాన్‌సింగ్‌తండా ప్రాథమిక పాఠశాలలో..



చిల్పూరు: మల్కాపూర్ జ్యోతినికేతన్‌లో..



స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండ జెడ్పీఎస్ఎస్‌లో..



రఘునాథపల్లి: కోమల్ల ప్రాథమిక పాఠశాలలో..



బచ్చన్నపేట: మహనీయుల వేషధారణలో విద్యార్థులు



తరిగొప్పుల: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



దేవరుప్పుల: శ్రీసాయిప్రశాంతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థుల బాలల దినోత్సవ కాన్వాయ్



పాలకుర్తి: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఎస్సై పవన్‌కుమార్



జనగామ రూరల్: 'సెయింట్ పాల్స్'లో స్టాళ్లను పరిశీలిస్తున్న ఎంఈఓ రాజేందర్



'అరబిందో'లో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

పార్టీ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం చేసేలా పార్టీ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు సోమిడి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు సట్ల వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నాయకులు బొజ్జపల్లి సుభాష్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, ఇనుగాల యుగేందర్‌రెడ్డి, ఐలోని అంజిరెడ్డి, రడపాక ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ నరేంద్రమోదీ లక్ష్యం

కొడకండ్ల: వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తూ దేశాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుతున్నారని మండల సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి కర్ర శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన బీజేపీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. కోటేశ్వర్, మహేందర్, సోమన్న, ఉపేందర్, అంజనేయులు, శ్రీనివాస్, ఉపేందర్, మహేష్, పరమేష్ పాల్గొన్నారు.

కేజీకేఎస్ మండల కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న అధ్యక్ష, కార్యదర్శులు

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య, బాల్నె వెంకటమల్లయ్య ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. కేజీకేఎస్ మండల అధ్యక్షుడిగా మండలంలోని తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన మాచర్ల రఘురాములు వరుసగా రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా పులి శ్రీనివాస్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా గట్టు రమేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా పొన్నం రంజిత్, మాచర్ల బిక్షపతి, మందపురం అంజయ్య, వంగ వేణు, కార్యదర్శిగా కత్తి శ్రీనివాస్, సహాయకార్యదర్శిగా బత్తిని రాజు, కమిటీ సభ్యులుగా పులి స్వామి, గట్టు చిన్నకుమార్, వడ్లకొండ నర్సయ్య, నారాయణ, లక్ష్మీనారాయణ, నరేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాచర్ల రఘురాములు మాట్లాడుతూ సంఘం మండల అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి ఎన్నికకావడం సంతోషంగా ఉందన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన సంఘం జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు



జనగామరూరల్: గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ నాగరాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, దేశ మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థకార్యదర్శి ఎం.సుధీర్, రిటైర్డ్ డ్రాయింగ్ మాస్టర్ రాజేంద్రప్రసాద్, లైబ్రేరియన్ కష్ణ, రాంచందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను బలోపేతం చేయండి

బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటు పడాలని మండలంలోని నారాయణపురం సెకండరీ పాఠశాల హెచ్‌ఎం ఇంద్రసేనారెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో బడుల అభివృద్ధికి పాటు పడిన దాతలను సన్మానించారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడారు. ఎస్ఎంసీ చైర్మన్లు కమలమ్మ, మంజుల, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమతో ప్రత్యామ్నాయ ఆదాయం



పశువైద్య శిబిరం ప్రారంభిస్తున్న డాక్టర్ శిల్ప

దేవరుప్పుల: రైతులు పాడిపరిశ్రమను అభివృద్ధి చేసుకుంటే ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పొందుతారని పశువుల డాక్టర్ శిల్ప సూచించారు. గురువారం మండంలోని రాజీవ్ నగర్‌లో పశుసంవర్ధక, గణాభివృద్ధి ఉమ్మడి వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో గోపాలమిత్ర ,జనగామ ఏరియా సూపర్‌వైజర్ జైపాల్ రెడ్డి, శ్రీను,సోమయ్య గోపాల మిత్రులు రమేష్, వీరాస్వామి,శోభన్, స్థానిక విజయ డెయిరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నర్మెట: పాడిపశులకు వచ్చే గర్భకోశవ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి సర్వట్‌వార్ నేహ అన్నారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, ఉమ్మడి వరంగల్ జిల్లా పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో కన్నెబోయినగూడెంలో గురువారం ఏర్పాటు చేసిన గర్భకోశవ్యాధుల ఉచిత శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సార్టెడ్ సెమన్‌ను ఆవులుకు వేశారు . ఈ సెమన్ గోపాల మిత్రలు, ప్రభుత్వ పశువైద్యశాలలో సైతం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సదవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా ఆమె కోరారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

లింగాలఘణపురం: రైతులు తెచ్చిన పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీరస్వామి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు హరీశ్‌లు గురువారం రెవెన్యూ విభాగం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు.పత్తి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అదనపు కలెక్టర్‌ను కోరారు. వీరితో పాటు నాయకులు శ్రీనివాసు, మహేశ్, రమేష్, రాజు, సాంబరాజు, రజిని తదితరులు ఉన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం

బచ్చన్నపేట: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ అన్నారు. పీఏసీఎస్ 71వ వారోత్సవాల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. రైతులకు పంట రుణాలతో పాటు ట్రాక్టర్ల కొనుగోలుకు, వ్యాపారాల నిమిత్తం రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సంతోష్, వైస్ చైర్మన్ మద్దికుంట రాధ, డైరెక్టర్లు సిద్దిని రాములు, గడిపె ప్రభాకర్, వేముల లక్ష్మణ్‌గౌడ్, తాడిచెట్టు యాదమ్మ, దాసారం శ్రీనివాస్, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

'పాలకుల తప్పుడు విధానాలపై సమరం'



రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు

జనగామ రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, కార్మికులపై అవలంబిస్తున్న తప్పుడు విధానాలపై సమరం తప్పదని వామపక్ష పార్టీ అనుబంధ సంఘాల నేతలు అన్నారు. గురువారం సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాల జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 19, 20 తేదీల్లో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన, ధర్నాలు, 26న కలెక్టరేట్ ఎదుట ఆందోళనల నిర్వహణపై వామపక్షపార్టీల రౌండ్‌టేబుల్ సమావేశం ఆర్.మీట్యా నాయక్, పి ఉపేందర్, ఏ.రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడారు. సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, అజ్మీర సురేష్ నాయక్, దాసగాని సుమ, గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఫౌండేషన్ సేవలు అభినందనీయం



జ్యూస్ పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం సిద్దయ్య

బచ్చన్నపేట: అన్ని వర్గాల ప్రజలకు సేవలను అందిస్తున్న వాస్విక్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మండలంలోని బండనాగారం గ్రామ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం ఇజ్జగిరి సిద్దయ్య అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో ఫౌండేషన్ 6వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ తరపున పండ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడుతూ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. ఆముదాల భూపాల్‌రెడ్డి, నూకల నర్సిరెడ్డి, రాపెల్లి జనార్దన్, కార్యదర్శి భానుప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టాలి



మాట్లాడుతున్న మోకు కనకారెడ్డి

రఘునాథపల్లి: ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో మైలారం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సీపీఎం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ మోదీ ప్రభుత్వం దేశంలో కార్పొరేట్ శక్తులకు దేశ సంపద దోచిపెట్టడానికి సంస్కరణలు వేగవంతం చేయడానికి తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ప్రజలకు ఆశలు, భ్రమలు కల్పిస్తూ కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కాగా, మహాసభలో సీపీఎం మండల కార్యదర్శిగా రెండో సారి శ్రీమన్నారాయణపురానికి చెందిన గంగాపురం మహేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా పొదల నాగరాజు, కాసాని పుల్లయ్య, మైలారం వెంకటేశ్వర్లు, ఐలయ్య, మల్లేష్, యాదగిరి, లవకుమార్, యాదగిరి, వెంకటస్వామి, చంద్రయ్య, చక్రపాణి, సత్తిరెడ్డి, రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


నిందితులను కఠినంగా శిక్షించాలి

జనగామ రూరల్: వికారాబాద్ జిల్లాలో ఉద్యోగ నిర్వహణలో వెళ్లిన కలెక్టర్, రెవెన్యూ సిబ్బందిపై భౌతిక దాడులకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని టీజీఈ జాక్ చైర్మన్ ఖాజా షరీఫ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ అధికారి మన్సూర్‌కు వినతి పత్రాన్ని అందించారు. కో చైర్మన్ చంద్రశేఖర్ రావు, సెక్రటరీ మహిపాల్‌రెడ్డి, ఆర్డీఓ వెంకన్న, శ్రీనివాస్, రాజనర్సయ్య, సంపత్, హఫీజ్, చందర్, నాగార్జున, విష్ణు, సెల్లా, అరుణ, పవన్, శ్రీధర్, నూరువుద్దీన్ పాల్గొన్నారు.

రేపు సామూహిక సత్యనారాయణ వ్రతాలు

జనగామ: పట్టణంలోని బతుకమ్మకుంట విజయదుర్గా ఆలయం నందు సామూహిక సత్యనారాయణ వ్రతాలను రేపు (శనివారం) నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు ఆరాధ్యశర్మ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ వ్రతాల్లో పాల్గొనే వారు పూజా సామగ్రితో రావాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన



పాలకుర్తి: మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఐ మహేందర్ రెడ్డి పరిశీలించారు. గురువారం పాలకుర్తి, లక్ష్మీనారాయణపురం గ్రామాల్లో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఐ సందర్శించి పలు సూచనలు చేశారు. రైతులు రోడ్లపై ధాన్యం నిల్వ చేయకూడదని అన్నారు.

విద్యార్థులకు అతిథి భోజనం



చిల్పూరు: తహసీల్దార్ సరస్వతి పుట్టినరోజుతో పాటుగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం చింతల కన్నయ్య, ఎంఈఓ దాసరి గోవర్ధన్, ఉపాధ్యాయులు రాధాకృష్ణ, శ్రీదేవి, శారద, అంగన్వాడీ టీచర్ సీన, రజనీకుమార్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం


పత్తికి మద్దతు ధర ఇవ్వాలి

జనగామ రూరల్: పత్తిరైతులకు ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి కోరారు. ఈ మేరకు గురువారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు.

ఎల్‌ఓసీ అందజేత

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామంలో పసుల నాగమణికి మంజూరైన రూ. 50వేల ఎల్‌ఓసీని సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగమణి కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి విన్నవించగా ఎల్‌ఓసీని మంజూరు చేయించారని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్‌లో శ్రీలక్ష్మీనరసింహస్వామి పరపతి సంఘం సభ్యుడు దొరగొల్ల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం విదితమే. గురువారం జరిగిన దశదిన కర్మలో పరపతి సంఘం వ్యవస్థాపకులు మేకల శంకరయ్య సభ్యులతో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లయ్య మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. మోర్తాల మహేందర్, మేకల శ్రీను, గట్టయ్య, శేఖర్, మదార్, గట్టయ్య తదితరులు ఉన్నారు.

అప్పిరెడ్డిపల్లెలో..

దేవరుప్పుల: మండలంలోని అప్పిరెడ్డిపల్లెలో కాంగ్రెస్ నాయకుడు కుక్కల సోమయ్య మృతి చెందాడు. కాగా పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాల వేసి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. విజయడెయిరీ జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కూకట్ల కొమురయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.

నివాళి

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన గాదె భాస్కర్‌రెడ్డి (51) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, నిడిగొండ పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నర్సింహారెడ్డి, కోళ్ల రవిగౌడ్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జఫర్‌గఢ్: మండలంలోని తీగారంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జిట్టబోయిన గోపాల్, మాజీ ఉప సర్పంచ్ కలకోట అనిల్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఆర్ఏఈ రామకృష్ణ, వర్క్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర సర్వే

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగుతోంది. గురువారం ఎన్యుమరేటర్లు గ్రామాల్లోని ఇళ్లలో కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు. కాగా, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ మల్లికార్జున్‌లు సర్వేలను పరిశీలించారు.

రేషన్ బియ్యం పట్టివేత

దేవరుప్పుల: అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్టు ఎస్సై ఊర సృజన్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని ధరావత్‌తండాలో ధరావత్ రాజేష్ ఇంటి ఆవరణలో అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేసి నిల్వ చేశాడన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా ఐదు క్వింటాల్ బియ్యం దొరికినట్టు పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ బియ్యం అమ్ముకున్నా, కొనుగోలు చేసినా చట్టవిరుద్ధమన్నారు. రాజేష్‌పై కేసు నమోదు చేసి తదుపరి చర్యల కోసం సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారం అందించామన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై సదానందం, సిబ్బంది యాకే ష్ ఉన్నారు.

నిధుల లేమితో అసంపూర్తిగా భవనాలు



స్లాబ్ లెవల్ వరకే పరిమితమైన మహిళా కమ్యూనిటీ భవనం



అసంపూర్తిగా ఉన్న పశువైద్యశాల భవనం

చిల్పూరు: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండలంలోని పల్లగుట్ట గ్రామంలో చేపట్టిన భవన నిర్మాణాలు నిధుల లేమితో అసంపూర్తిగా నిలిచాయి. గ్రామంలోని పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరుకోగా కొత్త భవనంతో పాటు మహిళా సంఘాల కోసం మరో భవన నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే రాజయ్య సీడీఎఫ్ నిధుల నుంచి ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున మంజూరు చేయిస్తున్నట్లు ప్రకటించి పనులకు శంకుస్థాపన చేశారు. కాగా, పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు మహిళా సంఘం భవనం స్లాబ్ లెవల్ వరకు, పశు వైద్యశాల భవనాన్ని అసంపూర్తిగా వదిలేశారు. అప్పటి వరకు చేసిన పనుల బిల్లుల కోసం మూడేళ్లుగా తిరుగుతున్నా మంజూరు కాకపోవడంతో పనులు నిలిపివేశారు. ప్రస్తుతం పశువైద్యశాల భవనం మందు బాబులకు అడ్డాగా మారింది. అధికారులు స్పందించి భవనాల పూర్తికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జనగామ :
9951602871
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాకేష్ వర్మ (S.R) : 9885438059 (జనగామ)
ఎన్. అనిల్ (S.R) : 9949363827 (పాలకుర్తి)
ఎల్. అనిల్ (S.R) : 8074977328 (స్టే॥ ఘన్‌పూర్)